# నాలుగు నియమాలు

ప్రఖ్యాత ఇస్లామీయ పండితులు

**ముహమ్మద్ ఇబ్నె అబ్దుల్ వహ్హాబ్**

(రహిమహుల్లాహ్)

Rowad Translation Center Rabwah Association IslamHouse Website

This book is properly revised and designed by Islamic Guidance & Community Awareness Association in Rabwah, so permission is granted for it to be stored, transmitted, and published in any print, electronic, or other format - as long as Islamic Guidance Community Awareness Association in Rabwah is clearly mentioned on all editions, no changes are made without the express permission of it, and obligation of maintained in high level of quality.

Telephone: +966114454900

Fax: +966114970126

P.O.BOX: 29465

RIYADH: 11557

ceo@rabwah.sa

www.islamhouse.com

# నాలుగు నియమాలు

## ప్రఖ్యాత ఇస్లామీయ పండితులు

## ముహమ్మద్ ఇబ్నె అబ్దుల్ వహ్హాబ్ (రహిమహుల్లాహ్)

**అనంత కరుణాప్రదాత, అపార కృపాశీలుడైన అల్లాహ్ శుభనామముతో**

ఇహపరలోకాలలో మిమ్మల్ని రక్షించమని సర్వశక్తిమంతుడు, అద్భుతమైన సింహాసనాని ప్రభువు అయిన అల్లాహ్ ను అర్థిస్తున్నాను. ఇంకా,

మీరెక్కడ ఉన్నా మిమ్మల్ని అనుగ్రహించమనీ; శుభాలు పొంది సుఖసంతోషాలతో ఉన్నప్పుడు కృతజ్ఞతతో, బాధలలో ఉన్నప్పుడు సహనంతో జీవితం గడిపే వారిలో మిమ్మల్ని ఒకరిగా చేయమనీ, ఒకవేళ ఏదైనా పాపం జరిగితే వెంటనే పశ్చాత్తాప పడుతూ, క్షమాపణ కోరేవారిలో మిమ్మల్ని ఒకరిగా చేయమనీ నేను వేడుకుంటున్నాను. నిజానికి ఈ మూడు విషయాలు మనిషి యొక్క సంతోషానికి చాలా కీలకమైనవి.

ఇంకా నేను మీ కొరకు ఇలా ప్రార్థిస్తున్నాను – మిమ్ములను అల్లాహ్ తనకు విధేయులుగా చేయుగాక – అంటే చిత్తశుద్ధితో మనస్పూర్తిగా కేవలం అల్లాహ్ ను మాత్రమే ఆరాధించే ఇబ్రాహీమ్ అలైహిస్సలాం ధర్మమైన హనీఫియహ్ వైపు అల్లాహ్ మీకు మార్గదర్శకత్వం చేయుగాక! అల్లాహ్ ప్రకటన: "మరియు నేను జిన్నాతులను మరియు మానవులను సృష్టించింది కేవలం వారు నన్ను ఆరాధించటానికే!" 51:56. తనను ఆరాధించడానికి మాత్రమే అల్లాహ్ మిమ్మల్ని సృష్టించాడని మీకు తెలిసిన తరువాత ఆచార శుద్ధి (పవిత్రత) లేకుండా ప్రార్థన చెల్లనట్లుగా ఆరాధనను ఏకేశ్వరోపాసనతో చేస్తే తప్ప

అది "ఆరాధన" అని పిలవబడదని మీరు గ్రహించాలి,. కాబట్టి, ఆరాధన బహుదైవారాధనతో కలుషితమై పోతే, హదత్ (మలమూత్రాల విసర్జన, వీర్యస్ఖలనం, బహిష్టు మొదలైనవి) ద్వారా ఒకరి ఆచార శుద్ధి (పరిశుద్ధత) చెడి పోయినట్లే, ఆరాధన కూడా చెడిపోతుంది. బహుదైవారాధన అల్లాహ్ యొక్క ఆరాధనను నిర్వీర్యం చేస్తుందని, ఒకరి సత్కార్యాలకు విలువ లేకుండా చేస్తుందని మరియు ఒకరిని శాశ్వతంగా నరకాగ్నికి పంపుతుందనే ముఖ్యవిషయాన్ని గ్రహించి, దీని గురించి తెలుసుకోవడం మీ గొప్ప కర్తవ్యంగా పరిగణిస్తే, తద్వారా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కు సాటిగా భాగస్వాములను కల్పించే ఈ ఉచ్చు నుండి అల్లాహ్ మిమ్మల్ని రక్షించగలడు. అల్లాహ్ ప్రకటన: “నిశ్చయంగా, అల్లాహ్ తనకు సాటి కల్పించటాన్ని (షిర్కును) ఏ మాత్రం క్షమించడు, కాని ఆయన దానిని విడిచి (ఇతర ఏ పాపాన్నైనా) తాను కోరిన వానిని క్షమిస్తాడు!” 4:116. అల్లాహ్ తన గ్రంథంలో పేర్కొన్న నాలుగు నియమాలను తెలుసుకోవడం ద్వారా దీనిని సాధించవచ్చు.

## మొదటి నియమం:

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఎవరికి వ్యతిరేకంగా పోరాడారో అలాంటి బహుదైవారాధకులు కూడా అల్లాహ్ సృష్టికర్త మరియు వ్యవహారాలను చక్కదిద్దేవాడనే సత్యాన్ని అంగీకరించారని తెలుసు కున్నప్పటికీ, ఇది వారిని ఇస్లాం మార్గంలోకి తీసుకురాలేక పోయిందని ఈ ఖుర్ఆన్ ఆయతులో నిరూపించబడింది. “వారిని అడుగు: “ఆకాశం నుండి మరియు భూమి నుండి మీకు జీవనోపాధిని ఇచ్చేవాడు ఎవడు? వినేశక్తీ, చూసేశక్తీ ఎవడి అధీనంలోఉన్నాయి? మరియు ప్రాణం లేని దాని నుండి ప్రాణమున్న దానిని మరియు ప్రాణమున్న దాని నుండి ప్రాణం లేని దానిని తీసేవాడు ఎవడు? మరియు ఈ విశ్వవ్యవస్థను నడుపుతున్నవాడు ఎవడు?” 10:31

## రెండవ నియమం:

వారిలా అన్నారు: “మేము వారిని ప్రార్థించాము మరియు అల్లాహ్ వద్ద సామీప్యత మరియు మధ్యవర్తిత్వం కోసం మాత్రమే వారి వైపు మరలినాము”. ఆ సామీప్యత మరియు మధ్యవర్తిత్వం గురించిన వాదన ఈ ఆయతులో ఇలా ఉన్నది: “ఇక ఆయనను వదలి ఇతరులను సంరక్షకులుగా చేసుకునేవారు (ఇలా అంటారు) “వారు మమ్మల్ని అల్లాహ్ సాన్నిధ్యానికి చేర్చుతారని మాత్రమే వారిని ఆరాధిస్తున్నాము.” నిశ్చయంగా అల్లాహ్ వారిలో ఉన్న భిన్నాభిప్రాయాలకు తగినట్లుగా వారి మధ్య తీర్పు చేస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ అసత్యవాదికి, కృతఘ్నునికి మార్గదర్శకత్వం చేయడు.” 39:3. మధ్యవర్తిత్వ దావా గురించి ప్రస్తావించ బడిన ఈ ఆయతులో ఇలా ఉన్నది: మరియు వారు అల్లాహ్ ను కాదని తమకు నష్టంగానీ, లాభం గానీ కలిగించలేని వాటిని ఆరాధిస్తున్నారు. మరియ వారు ఇలా అంటున్నారు: “వీరు మాకు అల్లాహ్ వద్ద సిఫారసు చేసేవారు.” 10:18

మధ్యవర్తిత్వం రెండు రకాలు: తిరస్కరించబడిన మధ్యవర్తిత్వం మరియు ఆమోదించబడిన మధ్యవర్తిత్వం.

అల్లాహ్ తప్ప ఇతరుల నుండి కోరేదే తిరస్కరించబడిన మధ్యవర్తిత్వం. అల్లాహ్ తప్ప మరెవరూ ప్రసాదించలేరని ఈ ఆయతులో ప్రకటించబడింది. “ఓ విశ్వాసులారా! ఏ బేరం గానీ, ఏ స్నేహం గానీ, ఏ సిఫారసు గానీ పనికిరాని దినం రాకముందే, మేము ప్రసాదించిన జీవనోపాధి నుండి (మామార్గంలో) ఖర్చు పెట్టండి మరియు సత్యతిరస్కారలు, వారే! దుర్మార్గులు.” 2: 254

కేవలం అల్లాహ్ నుండి కోరేదే ఆమోదించబడిన మధ్యవర్తిత్వం. మధ్యవర్తిత్వం ద్వారా మధ్యవర్తి గౌరవించబడతాడు. అల్లాహ్ అనుమతి మంజూరు చేసిన వాని ద్వారా మాత్రమే సిఫారసు కోరబడుతుంది. అతని

మాటలు మరియు పనులతో అల్లాహ్ సంతోషిస్తాడు. ఖుర్ఆన్ లో అల్లాహ్ ప్రకటన: {ఆయన సమ్ముఖంలో - ఆయన అనుజ్ఞ లేకుండా – సిఫారసు చేయగల వాడెవడు? 2: 255.

## మూడవ నియమం:

వివిధ రకాల ఆరాధనలు చేస్తున్న బహుదైవారాధక ప్రజల మధ్య ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఉద్భవించారు. కొందరు దేవదూతలను ఆరాధించేవారు, కొందరు ప్రవక్తలను మరియు సత్పురుషులను ఆరాధించేవారు, కొందరు చెట్లను మరియు రాళ్లను ఆరాధించేవారు, మరికొందరు సూర్యచంద్రులను ఆరాధించేవారు. ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారందరితో ధర్మపోరాటం జరిపినారు. ఖుర్ఆన్ ప్రకటన: “మరియు అధర్మం (ఫిత్నా) ఏ మాత్రం మిగలకుండా పోయే వరకు మరియు ఆరాధన (ధర్మం) కేవలం అల్లాహ్ కొరకే ప్రత్యేకించబడనంత వరకు వారితో (సత్యతిరస్కారులతో) పోరాడుతూ ఉండండి.” 8:39.

సూర్యచంద్రుల ఆరాధన చేయకూడదనే ఆజ్ఞ ఖుర్ఆన్ లోని ఈ ఆయతులో ఉన్నది: “మరియు ఆయన చిహ్నాలలో రేయింబవళ్ళు మరియు సూర్యచంద్రులన్నాయి. మీరు మీ సూర్యునికి గానీ, చంద్రునికి గానీ సజ్దా చేయకండి. కానీ, వాటిని సృష్టించిన అల్లాహ్ కు మాత్రమే సజ్దా చేయండి.” 41:37.

దేవదూతల ఆరాధన చేయకూడదనే ఆజ్ఞ ఈ ఆయతులో ఉన్నది: “మరియు మీరు దేవదూతలనో లేదా ప్రవక్తలనో ప్రభువులుగా చేసుకోండని ఆయన మిమ్మల్ని ఎన్నడూ ఆజ్ఞాపించడు.” 3:80.

ప్రవక్తల ఆరాధన చేయరాదనే ప్రస్తావన ఈ ఆయతులో ఉన్నది: “అల్లాహ్ ఇలా ప్రశ్నించినప్పుడు “ఓ మర్యమ్ కుమారుడైన ఈసా! ఏమీ? నీవు ప్రజలతో: ‘అల్లాహ్ కు బదులుగా నన్నూ మరియు నా తల్లినీ

ఆరాధ్యులుగా చేసుకోండి' అని చెప్పావా?" అని ప్రశ్నించగా, దానికి అతను (ఈసా) ఇలా అంటాడు, "నీవు సర్వలోపాలకు అతీతుడవు. నాకు పలకటానికి అర్హత లేని మాటను నేను పలకటం తగిన పని కాదు. ఒకవేళ నేను అలా చెప్పి ఉంటే, నీకు తప్పక తెలిసి ఉండేది. నా మనస్సులో ఉన్నది నీకు తెలుసు, కానీ నీ మనస్సులో ఉన్నది నాకు తెలియదు. నిశ్చయంగా నీవే సర్వ అగోచర విషయాలు తెలిసిన వాడవు." 5:116

సత్పురుషుల ఆరాధన చేయరాదనే ప్రస్తావన ఈ ఆయతులో ఉన్నది: "వారు, ఎవరినైతే వీరు ప్రార్థిస్తూ ఉన్నారో, వారే తమ ప్రభువు సాన్నిధ్యాన్ని పొందటానికి మార్గాన్ని వెతుకుతున్నారు. మరియు వారిలో ఆయనకు ఎవరు ఎక్కువ సాన్నిధ్యం పొందుతారోనని ప్రయత్నిస్తున్నారు. మరియు ఆయన కారుణ్యాన్ని ఆశిస్తున్నారు మరియు ఆయన శిక్షకు భయపడుతున్నారు." 17:57.

అలాగే చెట్లు మరియు విగ్రహాల ఆరాధన చేయకూడదనే ప్రస్తావన ఈ ఆయతులో ఉన్నది: మీరు అల్-లాత్ మరియు అల్-ఉజ్జలను గురించి ఆలోచించారా? మరియు మూడవదీ మరియు చివరిదీ అయిన మనాత్ (ను గురించి కూడా) ? 53:19-20

అబూ వాఖిద్ అల్ లైథి (రదియల్లాహు అన్హు) ఉల్లేఖించిన హదీథులో కూడా ఇలా పేర్కొనబడింది: "మేము ఇస్లాం స్వీకరించి ఎక్కువ సమయం గడవక ముందే, అల్లాహ్ యొక్క ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)తో హునైన్ యుద్ధం కొరకు బయలుదేరాము. ఆ మార్గంలో బహుదైవారాధకులు ఆరాధించే ఒక చెట్టు వచ్చింది. దానిని వారు "ధాత్ అన్వత్" అని పిలిచేవారు మరియు దానిపై వారు తమ ఆయుధాలను (దీవెన కోసం) వేలాడదీసేవారు. మేము ఆ చెట్టు మీదుగా వెళుతున్నప్పుడు, ఇలా అన్నాము: 'ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా! వారి కొరకు ధాత్ అన్వత్ ఉన్నట్లు మా కోసం కూడా ఒక ధాత్ అన్వత్ (చెట్టు)ను సూచించండి....'"

## నాలుగవ నియమం:

బహుదైవారాధనాపరంగా మన కాలంలోని బహుదైవారాధకులు మునుపటి బహుదైవారాధకుల కంటే అధ్వాన్నంగా ఉన్నారు. ఎందుకంటే పూర్వీకులు ఐశ్వర్యం పొందినపుడు, సుఖసంతోషాలతో ఉన్నప్పుడు ఇతరులను అల్లాహ్ కు భాగస్వామిగా కల్పించేవారు. కానీ కష్టనష్టాలలో అల్లాహ్‌కు హృదయ పూర్వకంగా అంకితభావంతో వేడుకునేవారు. కాని ఈనాటి బహుదైవారాధకులు మంచికాలంలో మరియు కష్టకాలంలో, రెండింటిలోనూ నిరంతరం అల్లాహ్ కు భాగస్వాములను కల్పిస్తున్నారు. దీని గురించి ఈ ఆయతులో ఇలా ప్రస్తావించబడింది: “వారు నావలోకి ఎక్కినప్పుడు, తమ భక్తిని కేవలం అల్లాహ్ కే ప్రత్యేకించుకుని, ఆయననే ప్రార్థిస్తారు. కానీ, ఆయన వారిని రక్షించి నేల మీదకు తీసుకు రాగానే ఆయనకు సాటి కల్పించసాగుతారు.” 29:65

అసలు విషయం అల్లాహ్ కే తెలుసును. మరియు అల్లాహ్ యొక్క శాంతి మరియు శుభాలు మన ప్రవక్త ముహమ్మద్ పై, ఆయన కుటుంబం పై మరియు ఆయన సహచరులపై వర్షించు గాక!

నాలుగు నియమాలు................................3

మొదటి నియమం: ........................................4

రెండవ నియమం:..........................................5

మూడవ నియమం: ......................................6

నాలుగవ నియమం:......................................8